అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
సోమవారం 24, మార్చి 2025 | సంపుటి :02 | సంచిక :39 | పేజీలు :04





## ఏప్రిల్ 23న పోలింగ్

- 25న ఓట్ల లెక్కింపు
- హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ రిలీజ్

05

## నెలకు రూ.లక్షా 24 వేలు



- ఎంపీల జీతాలు పెంచుతూ కేంద్రం నిర్ణయం
- మాజీ పార్లమెంట్ సభ్యుల పెన్షన్ రూ. 31 వేలు..

04



# మాధవరెడ్డికి మంత్రి పదవి ?

**కేబినెట్ విస్తరణలో ఛాన్స్ !**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఈనెల 30 లేదా వచ్చే నెల 3న కేబినెట్ విస్తరణ ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఇవాళ సీఎం రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ తదితర కీలక నేతలు ఢిల్లీకి చేరుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అధిష్టానం పెద్దలతో భేటీ అనంతరం మంత్రివర్గం కూర్పుపై నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. అయితే.. ఉమ్మ డి వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ నేత, నర్సంపేట ఎమ్మె ల్యే దొంతి మాధవరెడ్డికి కేబినెట్‌లో బెర్త్ ఖాయమనే ప్రచారం సాగుతోంది. ఈసారి మంత్రివర్గ విస్తరణలో తనకు అవకాశం కల్పించాలని మాధవరెడ్డి ఇప్పటికే కాంగ్రెస్ హైకమాండ్‌కు విన్నవించినట్లు సమాచారం. రెండుసార్లు నర్సంపేట ఎమ్మె ల్యేగా గెలుపొందిన దొంతి మాధవరెడ్డికి కరుడుగట్టిన కాంగ్రెస్‌వాదిగా రాష్ట్ర, జాతీయస్థాయిలో పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఢిల్లీ పెద్దలతోనూ మంచి సంబంధాలున్నాయి. కాబినెట్ విస్తరణ నేపథ్యంలో దొంతి మాధవరెడ్డి హస్తిన బాట పట్టడం ఈ వార్తలకు మరింత బలం చేకూర్చుతోంది.

–అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేతగా ప్రత్యేక గుర్తింపు
- పార్టీ పెద్దలతోనూ సన్నిహిత సంబంధాలు
- ఢిల్లీలో సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీ ఛీఫ్..

- అధిష్టానం పెద్దలతో చర్చించి మంత్రివర్గంపై నిర్ణయం !
- ఈనెల 30 లేదా వచ్చే నెల 3న ముహూర్తం..
- రేసులో నర్సంపేట ఎమ్మె ల్యే ఉన్నట్లు జోరుగా ప్రచారం
- తనకు అవకాశం ఇవ్వాలని హైకమాండ్‌కు దొంతి వినతి
- హుటాహుటిన హస్తినబాట పట్టడంతో వార్తలకు మరింత బలం

2 లో

**రేపటి నుంచి రాష్ట్ర స్థాయి**

## రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళా



04

## ఫిర్యాదులపై అలసత్వం వద్దు..

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి
- రెండు జిల్లాల్లోని గ్రీవెన్స్‌లో మొత్తం 205 దరఖాస్తులు

04



## ఎల్ఆర్ఎస్ గడువు పెంచం



- త్వరలోనే రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు
- భూసర్వేకు ప్రతి మండలానికో అధికారి
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

04

## జిల్లాలో 363 టీబీ కేసులు

- గత నమోదుతో పోలిస్తే 40 శాతం తగ్గుదల
- వ్యాధిగ్రస్తులకు నెలకు రూ. వెయ్యి..
- హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య

05



అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# మాధవ రెడ్డికి మంత్రి పదవి?



- కేబినెట్ విస్తరణలో దొంతికి ఛాన్స్ !
- జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేతగా ప్రత్యేక గుర్తింపు
- పార్టీ పెద్దలతోనూ సన్నిహిత సంబంధాలు
- ఢిల్లీలో సీఎం, డిసీఎం, పీసీసీ చీఫ్..
- అధిష్టానం పెద్దలతో చర్చించి మంత్రివర్గంపై నిర్ణయం !
- ఈనెల 30 లేదా వచ్చే నెల 3న ముహూర్తం..
- రేసులో నర్సంపేట ఎమ్మెల్యే ఉన్నట్లు జోరుగా ప్రచారం
- తనకు అవకాశం ఇవ్వాలని హైకమాండ్‌కు దొంతి వినతి
- హుటాహుటిన హస్తినబాట పట్టడంతో వార్తలకు మరింత బలం

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఈనెల 30 లేదా వచ్చే నెల 3న కేబినెట్ విస్తరణ ఉంటుందన్న ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలోనే ఇవాళ సీఎం రేవంత్‌రెడ్డి తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ తదితర కీలక నేతలు ఢిల్లీకి చేరుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అధిష్టానం పెద్దలతో భేటీ అనంతరం మంత్రివర్గం కూర్పుపై నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. అయితే.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ నేత, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి కేబినెట్‌లో బెర్త్ ఖాయమనే ప్రచారం సాగుతోంది. ఈసారి మంత్రివర్గ విస్తరణలో తనకు అవకాశం కల్పించాలని మాధవరెడ్డి ఇప్పటికే కాంగ్రెస్ హైకమాండ్‌కు విన్నవించినట్లు సమాచారం. రెండుసార్లు నర్సంపేట ఎమ్మెల్యేగా గెలుపొందిన దొంతి మాధవరెడ్డికి కరుడుగట్టిన కాంగ్రెస్‌వాదిగా రాష్ట్ర, జాతీయస్థాయిలో పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఢిల్లీ పెద్దలతోనూ మంచి సంబంధాలున్నాయి. కాబినెట్ విస్తరణ నేపథ్యంలో దొంతి మాధవరెడ్డి హస్తిన బాట పట్టడం ఈ వార్తలకు మరింత బలం చేకూర్చుతోంది.

### ఆ కోణంలోనే ..

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఇప్పటికే ఇద్దరు మహిళా నేతలు మంత్రులుగా కొనసాగుతున్నారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఇద్దరూ కేబినెట్‌లో ఫైర్‌బ్రాండ్ నేతలుగా కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలోనే మరో సీనియర్ నేతగా ఉన్న దొంతి మాధవరెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తే జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. అయితే.. జిల్లా నుంచి మూడో నేతకు మంత్రి పదవి దక్కుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఢిల్లీ పెద్దలతో ఉన్న సంబంధాలు, కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ అనుబంధం నేపథ్యంలో మాధవరెడ్డికి మంత్రి పదవి ఖాయమనే టాక్ పార్టీలో జోరుగా వినిపిస్తోంది. ఆ కోణంలోనే మంత్రి పదవిపై మాధవరెడ్డి సైతం ధీమాగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలోనే ఇవాళ రాత్రి ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూరింది.

### కాంగ్రెస్ ను వీడలేదు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేతగా దొంతి మాధవరెడ్డికి రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా, లేకున్నా ఆయన మాత్రం ఎన్నడూ హస్తంపార్టీని వీడలేదు. ప్రతికూల పరిస్థితుల్లోనూ నర్సంపేట నియోజకవర్గంలో తనపట్టు నిలుపుకున్నారు. 2014 ఎన్నికల్లో మాధవరెడ్డిని కాదని ఇతరులకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వడంతో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఘన విజయం సాధించి సంచలనం సృష్టించారు. తిరిగి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగారు తప్ప అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్‌లోకి వెళ్లలేదు. 2018 ఎన్నికల్లో ఓడినప్పటికీ పార్టీని ముందుకు నడిపి తన హవా కొనసాగించారు. ఎన్ని ప్రలోభాలు, ఒత్తిళ్లకు గురిచేసినా కాంగ్రెస్‌ను వీడలేదు. ఈక్రమంలోనే 2023 ఎన్నికల్లో తిరిగి రెండోసారి నర్సంపేట నుంచి గెలుపొందిన మాధవరెడ్డికి తొలిసారి మంత్రివర్గంలోనే చోటు దక్కుతుందని ఆయన అనుచరులు భావించారు. జిల్లా నుంచి కొండా సురేఖ, సీతక్కకు బెర్త్ దక్కడంతో వారు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకే కేబినెట్‌లో చోటు దక్కిందని, మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన దొంతికి మొండి చేయి చూపారన్న విమర్శలు గతంలో వచ్చిపడ్డాయి. ఈక్రమంలోనే రెండో దఫా విస్తరణలోనైనా దొంతికి మంత్రి పదవి ఇవ్వాలని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నేతలు అధిష్టానాన్ని కోరుతున్నారు.

> 'దొంతి 2023 శాసనసభ ఎన్నికల్లో నర్సంపేట నుంచి తాను గెలుపొందటమే కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో కీలకపాత్ర వహించినట్లు ఆయన వర్గీయులు పేర్కొంటున్నట్లు తెలిసింది. అంతేకాదు కొద్ది నెలల క్రితం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లోనూ నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తమ పార్టీ అభ్యర్థికి మాధవరెడ్డి భారీ ఆధిక్యాన్ని ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. కాగా దొంతికి మంత్రివర్గంలో స్థానం కల్పిస్తే త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని హస్తం శ్రేణులు ముఖ్య నేతల వద్ద ప్రస్తావించినట్లు సమాచారం.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

## బయోమెట్రిక్ హాజరు ప్రకారమే వేతనాలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : బయోమెట్రిక్ హాజరు ప్రకారమే సిబ్బందికి వేతన చెల్లింపులు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో బయోమెట్రిక్ హాజరు విధానంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగుల సమయ పాలన మరింత క్రమబద్ధంగా ఉండేలా చేయడం కోసం బయోమెట్రిక్ హాజరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది తప్పనిసరిగా ఉదయం , సాయంత్రం నిర్దేశిత సమయం ప్రకారం బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయాల్లో సిబ్బంది బయోమెట్రిక్ హాజరును పర్యవేక్షించి, విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి , అధికారులు తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్

## భూభారతి అమల్లోకి తీసుకురావడం హర్షనీయం

### భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : గత ప్రభుత్వం 2020 లో గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను రద్దు చేసినప్పటి నుండి రాష్ట్రంలోని ప్రజలు ముఖ్యంగా రైతులు నానా అవస్థలు పడుతున్న క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కొత్తగా ఏర్పాటు అయిన ప్రజా ప్రభుత్వం రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త భూ భారతి చట్టం అమల్లోకి తీసుకురావడం ఎంతో హర్షించదగ్గ విషయమని భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు సులభంగా వేగంగా సేవలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమామ్ బాబా, ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ అజారుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామస్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలు అంజలి, టీవీఆర్వోడబ్ల్యూఏ అధ్యక్షులు ఇనిగాల కృష్ణమూర్తి, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లో గడ్డం కేశవమూర్తి ప్రతిభ

- సన్మానించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు

అక్షర దర్బార్, హనుమకొండ : గోవాలో జరిగిన 47వ భారత మాస్టర్స్ (వెటరన్) నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. నేషనల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్స్ వెటరన్ 55 ప్లస్ విభాగంలో గడ్డం కేశవమూర్తి గుజరాత్, రాజస్థాన్ జట్టు క్రీడాకారులను సునాయాసంగా ఓడించారు. జాతీయస్థాయి మెయిన్ డ్రాలో ప్రవేశించి ఝార్ఖండ్ జట్టుపై 21-13, 21-11 స్కోరుతో విజయం సాధించారు. ఆరుపదుల వయసులో మాటల్లోనే కాకుండా క్రీడల్లో కూడా అద్భుతంగా రాణించిన గడ్డం కేశవమూర్తిని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు మాట్లాడుతూ పూర్వ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి సలహాలు, సూచనలు క్లబ్‌కు అవసరమని, నిరంతరం జర్నలిస్టుల తప్పొప్పులను నిర్భయంగా వెల్లడించే గొప్పమనసున్న నాయకుడు కేశవమూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, ఈసీ మెంబర్ దిలీప్, జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు కక్కెర్ల అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.




కేశవమూర్తిని సన్మానిస్తున్న ప్రెస్ క్లబ్ బాధ్యులు



# నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టండి

## మండల ప్రత్యేక అధికారి విజయ భాస్కర్

అక్షర దర్బార్, పరకాల : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గ్రామాలలో రానున్న వేసవి కాలంలో ఎలాంటి నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్ అన్నారు. పరకాల మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్ డబ్ల్యు యస్,విద్యుత్ శాఖ అధికారులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు యస్ డిప్యూటీ ఈఈ మధు కుమార్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ జయశంకర్, విద్యుత్ శాఖ ఏఈ, అన్ని గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# రేడియో గ్రాఫర్ కృష్ణకు ఉత్తమ సేవ అవార్డు

అక్షర దర్బార్, పరకాల : కాకతీయ మెడికల్ కాలేజీలో జిల్లా టిబి ఆఫీసర్ హిమబిందు ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా రోగులకు ఉత్తమ సేవ చేసినందుకు పరకాల ప్రభుత్వ హాస్పిటల్ రేడియో గ్రాఫర్ రసమల్ల కృష్ణకు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఉత్తమ సేవ అవార్డు అందజేయడం జరిగింది. రేడియో గ్రాఫర్ కృష్ణ మాట్లాడుతూ ఈ అవార్డు ఇంకా సేవ చేసే గుణాన్ని పెంపొంచే విధంగా ఉందని అన్నారు. అవార్డు వచ్చినందుకు హాస్పిటల్స్ సూపర్డెంట్ ,ఆర్ వో సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా డీఎం హెచ్ ఓ అప్పయ్య, మెడికల్ అధికారులు పాల్గొన్నారు.

# సాయి కుటుంబానికి అండగా ఉంటా..

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



అక్షర దర్బార్, దుగ్గొండి : రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన సాయికుమార్ కుటుంబానికి తాను అండగా ఉంటానని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భరోసా ఇచ్చారు. దుగ్గొండి మండలంలోని కేశవాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బొంతల సాయికుమార్ (35) గత పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేష్ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్ శాన పోయిన రాజ్ కుమార్ లతో కలిసి పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు సాయి కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినే రాజేశ్వరరావు, కేశవాపురం మాజీ సర్పంచ్ వైనాల మురళి..బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు మోడం విద్యాసాగర్ అంబిర్ రమేష్, పొగాకు బాలకృష్ణ,ప్ కొల్లూరి మోహన్ రావు, విజయ్ తదితరులు ఉన్నారు.

# ఐకమత్యమే మహా బలం

- ఆత్మీయ సమ్మేళనంలో ఆటపాట
- కుటుంబ సభ్యులకు బహుమతులు



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కాలనీవాసులు

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ నగరంలోని దేశాయ్ పేట రోడ్ కళ్యాణి నగర్ కాలనీ వాసులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమ కాలనీలోని కుటుంబ సభ్యులంతా ఆరెపల్లి సమీపంలోని ఏఎన్ఆర్ గార్డెన్స్ లో కలుసుకొని అట పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా కళ్యాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఐకమత్యంతో ఉంటే కాలనీలో ఆహ్లాద వాతావరణం ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోలి చెన్న రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి మధు సుధన్, గౌరవ అధ్యక్షుడు హరినాథ్, సలహాదారులు చిర్ల మల్లారెడ్డి, కాలనీ వాసులు కొండల్ రావు, సంతోష్, తిరుపతిరెడ్డి, వెంకట్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, వెంకట్ గౌడ్, రాం రెడ్డి, రాజేందర్ రెడ్డి, తుమ్మ ప్రభాకర్ రెడ్డి, సూరం ప్రతాప్ రెడ్డి, శివ కుమార్, వసంత్ కుమార్, చంద్ర శేఖ ర్, జయపాల్ రెడ్డి, పల్లం కుమారస్వామి, తుమ్మ శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శరత్ ను పరామర్శించిన సాయి తిరుపతి రెడ్డి



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని అయ్యప్ప జ్యువెలరీ యజమాని కన్నోజు శరత్ తండ్రి మృతి చెందగా సోమవారం రోజు పరకాల పట్టణ మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ నాయకులు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి శరత్ తండ్రి మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# ఉపాధ్యాయులకు అ'పూర్వ'సన్మానం




అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా పరకాల సీఎస్ఐ పాఠశాలలో 1984–85లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం హనుమకొండ 100ఫీట్స్ రోడ్ లోని ఓ అపార్ట్మెంట్ లో తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆనాటి హెచ్ఎం కేజే థామస్ పుట్టిన రోజు కావడంతో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 40 ఏండ్ల తర్వాత కలుసుకున్న వారు రోజంతా ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందిని పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈరోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో నరసింహ రామయ్య, పీఈటీ జేమ్స్, డీ కోర్నెల్, పౌల్, ఆటెండర్ తిప్ప పౌల్ తదిరులు పాల్గొన్నారు.



# బెట్టింగ్ కు పాల్పడితే సమాచారం ఇవ్వండి

## ఏసీపీ సతీష్ బాబు

అక్షర దర్బార్, పరకాల : క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్లు ప్రారంభమైన సందర్భంగా ఎవరైనా క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ కు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పరకాల డివిజన్ పరిధిలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడితే సమాచారం ఇవ్వాలన్నారు.



# తప్పుడు ఆరోపణలు చేస్తే చర్యలే..

## - తాడ్వాయి పీఏసీఎస్ పాలకవర్గం హెచ్చరిక

అక్షరదర్బార్, తాడ్వాయి: ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్)పై తప్పుడు ఆరోపణలు చేస్తూ, నిరాధార ఫిర్యాదులతో అధికారులను తప్పుదోవ పట్టించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పీఏసీఎస్ పాలకవర్గం హెచ్చరించింది. ఈ మేరకు సోమవారం పాలకవర్గం సభ్యులు సంయుక్తంగా తాడ్వాయి మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ఇందారపు లాలయ్య తోపాటు మరి కొందరు వ్యక్తులు కావాలనే సహకార సంఘంపై అవాస్తవ ఆరోపణలు చేస్తూ, అధికారులకు తప్పుడు ఫిర్యాదులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై విచారణకూ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. తాజాగా కమిషన్ డబ్బులు వాడుకున్నామంటూ అసత్య ప్రచారం చేస్తుండటం పూర్తిగా వాస్తవ దూరమని అన్నారు. సరైన సమాచారం లేకుండా ఇలా నిరాధార ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. ఒకరిద్దరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా సంఘాన్ని అప్రతిష్టపాలు చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి చర్యలు చేస్తున్నట్లు తాము గమనించామన్నారు. అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని హెచ్చరించారు.

## - చర్యలు తప్పవు

తప్పుడు ప్రచారాల కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారని, పాలకవర్గ సభ్యుల మనోభావాలు దెబ్బతింటున్నాయని పాలకవర్గం ఆవేదన వ్యక్తం చేసింది. అసత్య ప్రచారాన్ని కొనసాగిస్తే, న్యాయపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సోమవారం
24.03.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



## మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే
# ఎస్సీల వర్గీకరణ

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ**

అక్షర దర్బార్ ఆత్మకూర్ : మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. ఆదివారం రాత్రి ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడాన్ని స్వాగతిస్తూ నీరుకుల్లా గ్రామంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆర్షం స్వామి మాదిగ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు నిర్వహించడం జరిగింది. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ " మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు. డా, బి.ఆర్ అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే, మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులునద్దునూరి రఘు మాదిగ ,తదితరులు పాల్గొన్నారు



# నెలకు రూ. లక్షా 24 వేలు

- ఎంపీల జీతాలు పెంచుతూ కేంద్రం నిర్ణయం
- మాజీ పార్లమెంట్ సభ్యుల పెన్షన్ రూ. 31 వేలు..

అక్షరదర్బార్, న్యూఢిల్లీ : దేశంలోని పార్లమెంట్ సభ్యుల జీతాలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎంపీల శాలరీ 24 శాతం పెంచుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇప్పటిదాకా నెలకు లక్ష రూపాయలు జీతం తీసుకున్న ఎంపీలు ఇకపై లక్షా 24 వేలు తీసుకోనున్నారు. పెంచిన ఈ జీతం ఏప్రిల్ 1, 2025 నుంచి ఎంపీలు పొందుతారని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఎంపీల జీతం మాత్రమేగాక.. రోజువారీ ఖర్చులను కూడా రూ. 2 వేల నుంచి రూ. 2, 500కు పెంచారు. అంతేగాక మాజీ పార్లమెంట్ సభ్యుల పెన్షన్‌ను రూ. 25 వేల నుంచి రూ. 31 వేలకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసకుంది.

# ఫిర్యాదులపై అలసత్వం వద్దు

- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి
- రెండు జిల్లాల్లోని గ్రీవెన్స్ లో మొత్తం 205 దరఖాస్తులు



అక్షరదర్బార్, వరంగల్ : ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్‌రెడ్డి, ఉమారాణితో కలిసి వినతులు స్వీకరించారు. జిల్లావ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై మొత్తం 85 దరఖాస్తులు వచ్చాయి. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్నచర్యలు, విద్యుత్ సరఫరా, తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులు వివిధ శాఖల వారీగా 974 రాగా వాటిలో 65 మాత్రమే పరిష్కరించామన్నారు. వీలు లేని దరఖాస్తులను ఎందుకు పరిష్కరించ బడదో దరఖాస్తుదారుడికి వివరించే ప్రయత్నం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

### హన్మకొండ జిల్లాలో 120 అర్జీలు..

వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ నిర్వహించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో 120 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ ఆర్జీలను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులతో పాటు తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన
# వాగ్దానాలను నెరవేర్చాలి

**తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్ర**

**టీయూఎఫ్ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్**



అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉద్యమకారుల చైతన్య యాత్ర సోమవారం పరకాలకు చేరుకుంది. పరకాల ప్రాంత ఉద్యమకారులు అంబేద్కర్ సెంటర్ నుండి అమర ధామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ చీమ శ్రీనివాస్ కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని, ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల భూమి, నెలకు 25వేల రూపాయల పెన్షన్ తోపాటు తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ ఉద్యమకారులు ఇమ్మడిశెట్టి రవీందర్, వరంగల్ జిల్లా కో కన్వీనర్ దామెర మొగిలి, ఆలేటి రవీందర్, పసుల సంజీవయ్య, బొచ్చు కుమార్, గజ్జి శంకర్, గిద్దమూరి సురేష్, పల్లెబోయిన సారయ్య, నరసింహ రాములు, సాంబ రెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, రంగు మహేందర్, ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మంపేట పద్మశాలి సంఘం
# నూతన కమిటీ ఎన్నిక



దుగ్గొండి అక్షర దర్బార్ : దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట గ్రామం పద్మశాలి సంఘం నూతన గ్రామ కమిటీ ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడి గా కొలిపాక భాస్కర్, ఉపాధ్యక్షుడిగా కందగట్ల మదన్మోహన్, కార్యదర్శి గా అందే మొగిలి, కోశాధికారి గా దాసి నవీన్, కార్యవర్గ సభ్యులు గా కొక్కుల బిక్షపతి, కొలిపాక భాస్కర్ చిన్న ,కొలిపాక సుభాష్ ,వెంగళ బిక్షపతి,కూచన రాజేందర్, కూచన రంజిత్, కొలిపాక వెంకటేష్ ,అక్కపెల్లి సూరయ్య, కొలిపాక సతీష్ లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొలిపాక భాస్కర్ మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి దారి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.

# ఎల్ఆర్ఎస్ గడువు పెంచం

- త్వరలోనే రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు
- భూసర్వేకు ప్రతి మండలానికో అధికారి
- రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: ఎల్ఆర్ఎస్‌పై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతానికి ఎల్ఆర్ఎస్ గడువు పెంచే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఆశించిన స్థాయిలో స్పందన లభిస్తోందని పేర్కొన్నారు. ఇవాళ ఆయన మీడియాంతో చిట్‌చాట్ చేశారు. అక్రమ లేఅవుట్లను రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్లను సస్పెండ్ చేస్తున్నామని తెలిపారు. ఎవరూ ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో ఎల్ఆర్ఎస్ అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. భూముల రిజిస్ట్రేషన్ కు సర్వే మ్యాప్ తప్పనిసరి అని అన్నారు. భూమికి మ్యాప్ లేని వారికి కూడా సర్వే చేయించి నిర్ధారిస్తామని తెలిపారు. భూభారతి అమల్లోకి వచ్చాక రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని స్పష్టంచేశారు. భూసర్వే కోసం ప్రతి మండలానికీ ఓ సర్వేయర్‌తోపాటు డిప్యూటీ సర్వేయర్‌ను నియమించబోతున్నట్లు చెప్పారు. దాదాపు వెయ్యి మంది సర్వేయర్లను నియమిస్తామని మంత్రి వెల్లడించారు. తనకు ఏ ఎమ్మెల్యేతోనూ విభేధాలు లేవని పొంగులేటి స్పష్టం చేశారు.

## రేపటి నుంచి రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళా

అక్షరదర్బార్, వరంగల్: ఈనెల 25 నుంచి 27 వరకు వరంగల్ రంగసాయిపేటలోని నక్కలపల్లి రోడ్డులో గల జీఎం కన్వెన్షన్ హాల్ లో స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్టియం, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తిదారు సంఘాల మేళా జరుగనుంది. మూడు రోజుల పాటు ఈ మేళాలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన 40 రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్స్, అమ్మకం ఉంటుందని వ్యవసాయ శాఖ వరంగల్ జిల్లా అధికారి కే అనురాధ ఓక ప్రకటనలో తెలిపారు. రైతు ఉత్పత్తిదారు సంఘాల ఉద్దేశం, లక్ష్యాలు, విజయాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పొందే వివిధ బ్యాంకు లింకేజీ పథకాలను, నిష్ణాతులైన శాస్త్రవేత్తల ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని మేళాలో రైతులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని మేళాను విజయవంతం చేయాలని ఆమె కోరారు.




- గత నమోదుతో పోలిస్తే 40 శాతం తగ్గుదల
- వ్యాధిగ్రస్తులకు నెలకు రూ. వెయ్యి..
- హన్మకొండ కలెక్టర్ ప్రావీణ్య

# జిల్లాలో 363 టీబీ కేసులు

అక్షరదర్బార్, హన్మకొండ: క్షయ నిర్మూలనకు సకాలంలో క్రమం తప్పకుండా వైద్యచికిత్స పొందడం, మందులు వాడడం ద్వారా వ్యాధిని నివారించవచ్చునని కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. మార్చి 24 ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని కాకతీయ మెడికల్ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ఐదు గ్రామాలను క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా ప్రకటించామని తెలిపారు, జిల్లాలోని 26 ప్రభుత్వాసుపత్రులను కలుపుకొని సేవలు అందించేందుకు మూడు ట్రీట్మెంట్ యూనిట్స్ హనుమకొండ, ముల్కనూరు, పరకాలలో పని చేస్తున్నాయన్నారు. వ్యాధి నిర్ధారణ, ఫాలో అప్ సేవల కోసం జిల్లాలో 6 డిజిగ్నేటెడ్ మైక్రోస్కోపిక్ కేంద్రాలు పని చేస్తున్నాయన్నారు. టీబీ వ్యాధిగ్రస్తునికి పోషకాహారం తీసుకునేందుకు నెలకు రూ. వెయ్యి నగదు చికిత్స కాలంలో అతని ఖాతాలోకి జమ చేస్తున్నామన్నారు. అలాగే ఖరీదైన మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామన్నారు. 2022లో టీబీ కేసుల నమోదు గతంతో పోలిస్తే 40 శాతం తగ్గినందుకుగాను జిల్లాకు సిల్వర్ మెడల్ అందించారన్నారు. 2025 జనవరి నుండి ఇప్పటి వరకు 363 టీబీ కేసులు గుర్తించామన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 23న పోలింగ్

- 25న ఓట్ల లెక్కింపు
- హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ రిలీజ్

అక్షరదర్బార్, హైదరాబాద్: హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. ఈనెల 28న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆ రోజు నుంచి ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన, 9 వరకు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఏప్రిల్ 29నాటికి ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్ పదవీ కాలం మే 1న ముగియనుండటంతో ఎన్నికకు ఈసీ షెడ్యూలు విడుదల చేసింది.

# బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడిగా దామోదర్



అక్షరదర్బార్, భూపాలపల్లి: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) భూపాలపల్లి నియోజకవర్గ అధ్యక్షునిగా కొయ్యడ దామోదర్ ను రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ ప్రకటించారు. సోమవారం భూపాలపల్లిలో బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల ఓంకార్, భూపాలపల్లి మండల అధ్యక్షుడు బుర్రి కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రేజిగుంట్ల సునీల్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల ఐక్యతను, రాజ్యాధికార బాట లను ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు.



# భక్తుల ఇంటికి భద్రాద్రి తలంబ్రాలు

అక్షరదర్బార్, జనగామ: జనగామ ఆర్టీసీ డిపో లాజిస్టిక్ (కార్గో) ద్వారా భక్తుల ఇంటికే శ్రీ సీతారాముల కళ్యాణం తలంబ్రాలను రూ. 151కే అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. సోమవారం కలెక్టర్ శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ పోస్టర్ ని ఆర్టీసీ అధికారుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులు జనగామ బస్టాండ్ ఆవరణలో ఉన్న కార్గో లాజిస్టిక్ ద్వారా బుక్ చేసుకోవాలని కోరారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి తెలియజేస్తూ మరిన్ని వివరాలకు 9154298762ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగులకు షాక్!

- బెంగళూరులో 180 మంది ఎంప్లాయిస్ ను తొలగించిన బోయింగ్

అక్షర దర్బార్, నెట్ వర్క్: అమెరికాకు చెందిన విమానాల తయారీ సంస్థ బోయింగ్ పెద్ద సంఖ్యలో ఉద్యోగుల తొలగింపునకు రంగం సిద్ధం చేసింది. తీవ్రమైన ఆర్థిక ఒత్తిడులు ఎదుర్కొంటున్న సంస్థ.. ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకునే ప్రణాళికలో భాగంగా బెంగళూరులోని ఇంజినీరింగ్ టెక్నాలజీ సెంటర్ లో 180 మంది ఎంప్లాయిస్ ను తొలగించింది. గతేడాది డిసెంబర్ త్రైమాసికంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. అయితే, సిబ్బందిని తొలగించినప్పటికీ, కొత్త పోస్టులు కూడా సృష్టించినట్లు సమాచారం. కస్టమర్ సేవ, భద్రత, నాణ్యతా ప్రమాణాలను నిర్వహించడంపై స్పష్టమైన దృష్టి సారించామని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## మాదకద్రవ్యాల వినియోగంపై

# ఉక్కుపాదం

- నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్ సత్యశారద

అక్షరదర్బార్, వరంగల్: జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశపు హాలులో సోమవారం మాదకద్రవ్యాల జిల్లా నిరోధక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై అధికారులు తనిఖీలు ముమ్మరం చేయాలని, గంజాయి, డ్రగ్స్ రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి, హైవేల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ వినియోగం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, డ్రగ్స్ పంపిణీ చేసే పెడ్లర్స్ ను గుర్తించి వారిపై కఠిన కేసులు నమోదు చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగం కూడా శిక్షార్హమేనని, గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన 350 ప్రహరీ క్లబ్ ల ద్వారా విద్యార్థుల్లో గంజాయి, డ్రగ్స్ వినియోగం కలిగే దుష్ప్రభావాలపై చైతన్యం కల్పించాలని సూచించారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో, ప్రముఖ రోడ్ల కూడళ్లలో టోల్ ఫ్రీ నంబర్ 1908 ప్రదర్శించాలన్నారు. పోలీస్, విద్య, మెడికల్, అధికారులతో ప్రత్యేక బృందంగా ఏర్పాటుచేసి పాఠశాలలు, కళాశాలల్లో గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు, చట్టపరమైన శిక్షలు పై విస్తృత అవగాహనకు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, డ్రగ్స్, అక్రమ మద్యం, నాటుసారా అమ్మకాలు, రవాణాపై పెద్ద ఎత్తున నిఘా పెట్టామన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు జరగకుండా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 23 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఎంహెచ్ ఓ సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి రాజామణి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీఎస్పీ సైదులు, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఏసీపీలు కిరణ్ కుమార్, రవీందర్, రవాణా, పోలీస్, డ్రగ్స్, అటవీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్

# బిల్లును ఆమోదించాలి

- ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీల పోరు గర్జన
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్



అక్షర దర్బార్, హైదరాబాద్ : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ రెండో తేదీన ఢిల్లీలో బీసీల పోరుగర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్ లో పోరుగర్జన పోస్టర్ ను విడుదల చేసి ఆయన మాట్లాడారు. కేంద్రం ద్వంద విధానాలు పాటిస్తున్నదని ఆరోపించారు. మార్చి 31న ప్రత్యేక రైలులో ఢిల్లీకి బయలుదేరనున్నట్లు తెలిపారు. స్థానిక ఎన్నికలు, విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర శాసనసభలో బిల్లు ఆమోదించడం పట్ల పట్ల హర్షం వ్యక్తం చేశారు. పోరుగర్జనకు దేశంలోని 29 రాష్ట్రాల నుంచి బీసీల దండు కదిలివస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రులు పార్లమెంట్ లో బిల్లు పాస్ చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీసీ సంఘాల చైర్మన్ కిందారం గణేశ్ చారి, బాలగొని బాలరాజ్, కేంద్ర కమిటీ సభ్యుడు విక్రమ్ గౌడ్, బీసీ మహిళా అధ్యక్షురాలు మణి మంజరి పాల్గొన్నారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915